చారిత్రక కథ

# ధనమదాంధుల కొలువేల తాపసులకు

శ్రీ దేవరకొండ సనత్కుమారశర్మ

బమ్మెర పోతనామాత్యుడు తన భాగవతంలో అన్నాడు "ధన మదాంధుల కొలువేల తాపసులకు" అని. భాగవతంలోనే కాదు. భారతభూమిలో సర్వత్రా యీ విశ్వాసమే పొడగట్టుతుంది. అసలు భారతీయ సంస్కృతీ ప్రాముఖ్యత యిది యనియే చెప్పవచ్చును. రాజకీయ ప్రభావాలకు ప్రలోభాలకు లోబడక సముద్ర తరంగములవంటి క్షణికములైన సుఖాలకు దాసులుగాక శాశ్వత సుఖంకోసం సర్వ సుఖాలను భోగాలను త్యాగం చేయగల వీరులనుగన్న తల్లి మనభారతాంబ. బమ్మెర పోతన కర్మయోగి. కనుకనే తానుబోధించిన త్యాగశీలతను తానాచరించి చూపినాడు. కో అంటే కోకొల్లలుగా వచ్చే ధనరాసులను ధిక్కరించడమేగాక అట్టి దానిని పడుపు కూడుగా అభివర్ణించి యతిగులకు సైతం దాని మీద మమకారం కలుగకుండా చూచినాడు. 'అచట బుట్టిన చిగురు కొమ్మైన చేవ' అని అల్లసాని పెద్దన యొకచోట అభివర్ణించినట్లు ఒక్క పోతనామాత్యుడేగాక భారతభూమి ఆనాదినుండి త్యాగమూర్తుల కాలవాలమైనది. భోగులకుగాక త్యాగులకు, రాగులకుగాక విరాగులకు భారతభూమిలో గౌరవం మిన్న.

మన దేశస్వాతంత్ర్యానికి ఔన్నత్యానికి శత్రురాజులవల్ల ప్రమాదం కలుగనుండి క్షాత్ర బలం నిర్వీర్యమైనప్పటికీ ఆత్మబలంతో దేశ రక్షణ చేయగలధీశక్తి యిచ్చటి గోచిపాత రాయుళ్ళలోనే ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. ప్రాచీన యుగంలోనేగాక అర్వాచీన యుగంలోకూడా గాంధీమహాత్ముడు మనకీ సత్యాన్ని ధృవపరచినాడు. పౌరాణికకాలం నాటి మాటగాక చారిత్రిక కాలంనాటి ఒక ఘట్టం సంస్మరించుకొందాము.

సుదూరమైన 'మాసిడోనియా' నుండి సాక్షాత్తు దేవాంశ సంభూతుడ నని గర్వించే 'సికిందరు' భారతదేశంపై దండయాత్ర చేసిన రోజులవి. అతడు దిగ్విజయంకోసం బయలు దేరినాడు. కాబూలు, కాందహారు, యిరాన్, యిల్లా యెన్నో దేశాలను తన ప్రబల పరాక్రమానికి ఆహుతి చేసికొంటూ భారతదేశంలో అడుగుపెట్టినాడు. యీ దేశం సస్యశ్యామల మైందని విన్నాడు. కోపేశకి బయలుదేరిన వాడికి వీరూ వారూ అనేదేముంది? ఎక్కడ ఎక్కువ చిక్కుతుందంటే అక్కడికే వెళ్లుతాడు. దేవాంశ సంభూతుడనన్న గర్వం అతనిని ఆవరించింది. దానికితోడు వెళ్ళిన చోటల్లా అతనికి జయమే లభిస్తుంటే యీ గర్వం యినుమడించి అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఎంత గర్వోన్మత్తతతో నున్నా భారతదేశం అనేసరికి పెద్దగాలికి కొట్టుకొని పోయే మేఘంలా - తనక్రౌర్యం ఎగిరి పోతోంది. ఎందుకో అతనికి పెద్ద భయోత్పాతం కలిగింది. ఎంత పరమ నీచాతినీచమైన వేశ్యాలోలుడైన కాముకునికైనా ఒక్క పవిత్ర తామ తల్లినిచూస్తే వినమ్రభావం కలిగినట్లు సికిందరువంటి ప్రపంచ విజయకామునికికూడా భారతదేశం అంటే భక్తి యేర్పడనారంభించినది. అతడీ దేశాన్ని గురించి ఎన్నో మంచి సంగతులు విన్నాడింతకుపూర్వం. అలా విన్నవన్నీ నిజమౌతాయని అతని విశ్వాసం. కనుక అతనికి ఒక చక్కని యుపాయం తోచింది. అదేమంటే యీ దేశప్రజలెంత ధీరవరులో అంతటి త్యాగశీలురు, కల్లకపట మెరుగనివారని అతను తెలిసికొన్నాడు. వారిని బెదరిస్తే ఫలితం శూన్యమని గ్రహించినాడు. ప్రాధేయపడటం అంటే [illegible] వానికి న్యూనత అని భావించాడు. పోనీ మధ్యేమార్గంగా ఒక సిద్ధపురుషుని ఆశీర్వాదం పొంది ఆబలంతో భారతదేశాన్ని సయితం జయించవచ్చుననుకొన్నాడు. తాను దేవాంశ సంభూతుడననుకొన్నప్పటికి ఆ పప్పులు యిక్కడ వుడకవనుకొన్నాడు. యీదేశంలో యెందరో సిద్ధులూ తపస్సంపన్నులూ వుంటారని తెలుసు. వారినిచేరి వినయంతో నమస్కరిస్తే వారు సంతోషంతో యేదైనా వరమిస్తే ఆ బలంతో [illegible] యీ దేశాన్నే జయించవచ్చుననుకొన్నాడు. ఉపాయశాలికనుక యెదుటివారి మంచితనాన్ని బలహీనతను సాకుగాచేసికోవాలని యెత్తువేసినాడు. ఆప్రకారం తన దూతలను పంపినాడు గొప్ప సిద్ధుని గురించిన జాడ తెలిసికొని రమ్మని. దూతలు జాడ తెలిసికొని వచ్చినారు. దగ్గరలోనే ఒక అరణ్యంలో 'దాండ్యాయనుడ'నే మహర్షి వున్నాడని చెప్పినారు.

దాండ్యాయనుని పేరు వినగానే సికిందరుకు [illegible]గాలా ఉత్సాహం కలిగింది. తన కోర్కె

యిక తీరుతుందనుకొన్నాడు. యింకేం మహర్షిని పిలిపిద్దామనుకున్నాడేగాని అసలు విషయం గ్రహించలేకపోయినాడు. తన దేశంలో గురువులైతే తన కబురుచేరగానే చేతులు కట్టుకొని తన యెదుట నిలచేవారు. తన గురువైన అరిస్టాటులుకూడ తన వద్దకే వచ్చేవాడు. ఆదే అలవాటులోనున్నాడు పాపం సికిందరు. అరిస్టాటులు ప్రపంచ విఖ్యాత పురుషుడుకదా! అంతవాడే తన యింటికి హాజరైనప్పుడు వీరుమాత్రం యెందుకు రారన్న రాజగర్వంతో, యిక్కడకూడా పని కొనసాగించుకోవచ్చు నని కొన్నాడు. వెంటనే దాండ్యాయనుని సకల మర్యాదలతో తీసికొని రమ్మని దూతను పంపినాడు.

మహర్షి దాండ్యాయనులు కౌపీనధారులై సూర్యభగవానుని ధ్యానం యిస్తున్నారు. సికిందరు దూతవచ్చి వినమ్రుడై నమస్కరించి తన వెంటనే తెచ్చిన రథంమీద రమ్మని సికిందరు కోరికగా చెప్పినాడు. భారతీయ సాంప్రదాయం చక్కని విశిష్టత కలది. ఎంతటి ప్రభువైనా మహర్షులది త్యాగజీవితం. రాజులది భోగజీవితం. ఎప్పటికైనా త్యాగివద్దకు భోగిరావాలి. కాని భోగివద్దకు త్యాగిరాడు. యీ గౌరవాన్ని కాపాడటానికే ఎంతటి మహారాజైనా సకల గౌరవాలూ వర్జించి సత్రమభావంతో ఋష్యాశ్రమానికి వెళ్ళుతాడు. అంతేగాని తనవద్దకు రమ్మని కబురుచేయడు. ఆలాంటి గర్వంతో పాలకులు కబురుచేసినా సిద్ధ పురుషులు వానిని లెక్కించరు. తెలియకయో మహర్షులద్వారా యేదయినా నేరం జరిగి అపరాధులయితే అతనెంత మహర్షియైనా విచారణ నిమిత్తం రాజుమోల నిలబడి తీరాలి. అప్పటి సరవానా వ్యవసలో. మహర్షిని తన యొద్దకు పిలిపించడమంటే అతనిని దోషిగా నిర్ధరించడమన్నమాట. యితర సందర్భాలలో అలా తన కొలువుకు మహర్షులను పిలిపించే హక్కు ప్రభువులకులేదు. యిదే భారతీయ సంప్రదాయంలోని విశిష్టత.

యిలా దూతవచ్చి తనను రమ్మనగానే మహర్షి చాలా ఆశ్చర్యపోయినాడు. తానేమీ నేరము చేయలేదని తాను రాజదర్బారుకు రావలసిన అగత్యంలేదని అంతగా కావాలంటే సికిందరేవచ్చి తనను కలసికోవచ్చునని చెప్పి దూతను పంపివేసినాడు. యీజవాబు దూతను చాలా కలవర పెట్టినది. తన ప్రభువు సికిందరుపంపిన కబురుకు యిలాంటిజవాబు రావడం దూత వినడం యిదే ప్రథమం. ఏమీ చేయలేక రాజుతో యీ వార్త చెప్పినాడు యీ వార్త విని మంత్రులు మండిపడ్డారు. సికిందరంతటివాడు పిలిస్తే యీ సమాధానమా రావలసినది! వీనికి తగిన పాఠం చెప్పాలను కొన్నారు. కాని సికిందరుమాత్రం కార్యార్థి కనుక మంత్రులకు నచ్చచెప్పి వారిని వెంటబెట్టుకొని తానే ఆశ్రమానికి బయలుదేరాడు.

అది సాయంసమయం సికిందరు తన మంత్రులతో కలసి మహర్షి ఆశ్రమానికి వెళ్లినాడు తాను బయటనేవుండి తన రాకనుగూర్చి లోనికి కబురుచేసినాడు మహర్షి యిది ఋష్యాశ్రమం యిక్కడ రాచకార్యాలుండవు, రహస్యాలోచన లుండవు. ఎవరైనా ఏవేళనైనా రావచ్చు అనుమతితో నిమిత్తంలేదు అని జవాబు వచ్చింది. మంత్రులతో సహా సికిందరు లోనికి వెళ్లినాడు మహర్షి సూర్యకిరణములకు శరీరం వప్పగించి ఆ తపస్నానం చేసున్నారు సికిందరు ప్రవేశించి నమస్కరించినాడు. మహర్షి పలుకలేదు. ఉలుకలేదు ప్రతి నమస్కారంకూడా చేయలేదు. ఆశీర్వచన మసలేలేదు వచ్చితిరా అనలేదు యిదిచూచి మంత్రులు చాలా కోపగించుకుంటున్నారు. ఒక మంత్రి కల్పించుకొని అయ్యా! సికిందరు మహాప్రభువులు తమ దర్శనార్థంవచ్చి యున్నారన్నాడు. ప్రభువులతోను మహాప్రభువులతోనూ మాకు పనిలేదు. మానవులతోనే మాకుపని యిక్కడ మానవత్వానికే ప్రాధాన్యతగాని హోదాలకు గాదు మానవత్వాన్ని దర్శింపదలిస్తే మీ ప్రభువులు యిక్కడ వుండవచ్చునని మహర్షి జవాబు చెప్పినాడు. మంత్రులు లోలోపల మండిపోతున్నారు తాము స్వాగతమివ్వడం పలుకరించడం లేకపోగా మనకు మనంగా ఉలుకుస్తే యిదాజవాబు అని సికిందరుమాత్రం శాంతంగా వినయంగా మాట్లాడేనాడు అయ్యా నేను తమకెట్లు సేవచేయగలనో శెలవివ్వండి' అని అయినా మహర్షిలో మార్పులేదు అసలుమార్పు రావాలంటే ప్రభువులలోగల గర్వంపోవాలి కదా ఆ గర్వం వున్నంతకాలం యెంతవినయం ప్రదర్శించినా అతివినయం ధూర్తలక్షణంగా భావించి గుర్తింపరు తపోధనులు భర్తృహరి చెప్పలేదా. భూభర్తలు తత్థనాధిపుల పట్టిన గర్వము మానుటొప్పగునే ' అని ప్రభువులవారి కోసంకో మహర్షులకు కలిగేనష్టంలేదు అలాగే ప్రభువుల సంతోషంతో లాభమూలేదు కనుకనే సికిందరు వేసిన ప్రశ్నకు మహర్షి దాండ్యాయనుల వారీ క్రిందవిధంగా సమాధానం యిచ్చారు. ' నాకేమీ ఉపకారం-సేవ-చేయనక్కరలేదు గాని భగవద్దత్తమైన సూర్యకాంతి కడ్డముగా నీవు నిలబడినావు దానికి మాత్రమడ్డుగాకుము అంతేచాలు ' మహర్షి యిలా అనడానికి కారణం లేకపోలేదు సికిందరు మహర్షి కెదురుగా నిలబడటంవల్ల మహర్షిశరీరం మీదపడే సూర్యకిరణాల కడ్డునిలచినట్లయింది. మహర్షి గా చేస్తున్న ఆతపస్నానాని కంతరాయం కలిగింది యీ జవాబువిని మంత్రులు మరీ మండిపోయారు. అలా మండిపోవడం సహజంకూడాను 'బాబూ నేను మీకుపకారం చేస్తానండి' ఉపకారం వద్దు-గి సకారంవద్దు ప్రక్కకు తప్పుకో అదిపదివేలు ' అంటే ఎంత వెటకారమాడినట్లు! కాని వీటితో మహర్షికి పనియేముంది సికిందరుకు సరియైన పాఠం చెప్పటమే వారికి కావలసినది.

సికిందరుమాత్రం ఏమీ చలించలేదు మహర్షిలోని బ్రహ్మతేజస్సు తపోనిష్ఠవాని సాక్షించి నవి మహాత్మా! నేను తమ ఆశీర్వచన మర్థించి తమ దర్శనార్థమై వచ్చినా నన్నాడు వెంటనే నీకు శుభమగుగాక యని మహర్షి యాశీర్వదించినాడు కాని సికిందరుకిది చాలలేదు. వెంటనే మహాత్మా! నేను కోరుకొను నాకు వీరోచితమైన ఆశీర్వాదమునిండు అన్నాడు. అయితే నీ కోర్కె యేమని మహాత్ముల ప్రశ్న. నీ కోర్కె యేమిఅన్న మాటవిని సికిందరు పొంగిపోయినాడు. తానింత దూరం వచ్చి యింతసేపు వేచివున్నదానికి ఫలితం వచ్చిందనుకున్నాడు వెంటనే నాకు దిగ్విజయసిద్ధి కావాలన్నాడు. మహర్షి ఏదేశంమీదనని ప్రశ్నించారు.

ఎదురుగా మహర్షులున్నారు వారి ఆశీర్వాద బలంతో కోరిన కోరికలు లభిస్తాయన్న నమ్మకంతో వచ్చాడు సికిందరు మహర్షులు ప్రసన్నులైనారు దిగ్విజయం కావాలంటే ఏదేశంమీద

(తరువాయి 18 వ పేజీ)

నని ప్రశ్నించారు యింకా కావలసినదేమున్నది పనిలోపని కోరికఅంతా మళ్లీమళ్లీ కాకుండా ఒక్కసారి వెళ్లగక్కుడని అన్నింటికి బదులుగా ఒకసారే ఆశీర్వాదం తీసికొంటూ సరిపోతుం దనుకున్నాడు పాపం సికిందరు కనుకనే 'ముందుగా భారతదేశం, తరువాత ఆసియా ఖండం—దానిపైన ప్రపంచమంతా జయించా లనుకున్నాడు. యింక చిక్కావులే అను కున్నారు మహర్షి. అయితే యిదంతా జయించి ఏంచేస్తావన్నారు సికిందరుకు తాను దేవాంశ సంభూతుడనని గర్వంవుండేది యీ మాత్రం ప్రశ్నకు జవాబు చెప్పలేకపోయే సరికి మొగం చిన్నబోయింది. ప్రశ్నకు జవాబు తోచలేదు నిజానికి యేమి చెప్పగలడు. విశాలమైన ఆశా పాశంలో చిక్కుకొన్నాడే గాని దాని తరు వాత తాను ప్రజలకేమి చేయగలడో ఆలో చించుకోలేదు. ఒకవేళ పరిపాలన బాగు చేస్తానంటేనో, లేక ఏవో కొన్ని అదనపు సౌకర్యాలు కలిగిస్తానంటే అర్థమేముంది. తాను జయించాలని కోరే ప్రతివోటా అవి లేకనా తాను జయించటానికి బయలు దేరింది. అదిగాక తన ఏలుబడిలోకల రాజ్యంలో మాత్రం లోట్లులేవు కనుకనా! ఎవరి దేశంలో వారిని స్వేచ్ఛగా మన నివ్వాలిగాని పెత్తనం యెందుకు? దైవంమీద కనీసం అంతరాత్మ చెప్పేదానిమీద విశ్వాసం వున్నవాడు కనుక యీ ప్రశ్నకు యేమిచెప్పాలో తెలియలేదు. ఎంతో ఆలోచించి—దేశదేశాలు జయించాలను కొన్న ధైర్యం—కొన్నిటిని జయించిన ధైర్యం చిక్కబట్టుకొని చాలా మెల్లగా అన్నాడు 'యిదంతా జరిగిన తర్వాత ప్రజలకు పెద్దవిందు చేస్తా' నని రాజాధిరాజులను జయించినవాడు ఒక్క మహర్షి వద్ద పిల్లికన్న అధమం అయిపోయి నాడు. యీ ప్రతిభ యెందుకోవుంది?

సికిందరు చెప్పిన జవాబువిని మహర్షి వెంటనే యిప్పుడే వున్న ఫలంగా విందుచేసి వెయ్యి అన్నారు. విజయం సిద్ధించాలికదా అన్నాడు సికిందరు వెంటనే మహర్షి అందుకుని 'మాకు సికిందరు విజయం అంటే లక్షలాది మానవుల ప్రాణాలు తీయడం విందు అంటే అందరిని సంతోషపెట్టడం ఒకటి వినాశాత్మక మైనది. మరియొకటి సృజనాత్మకమైనది యీ రెంటికీ సమన్వయం కుదరదు. భగవంతు డొక్కడే అయినా నిర్మాణానికి, పోషణకూ, నాశనానికి వేరువేరు శక్తులుగా పనిచేస్తాడు. మా భారతీయ సంస్కృతి నాశనాన్ని ప్రబో ధిస్తుందంటే వప్పుకోవా? కోట్లకొలది మాన వుల ప్రాణాలుతీసి కొందరికి విందుచేస్తా ననడంలోనే సంస్కారమింకా అనిపిస్తోంది. మానవజన్మ నిర్మాణానికిగాని వినాశనానికి కాదని యిప్పుడైనా తెలుసుకో. కనుకనే మాన వత్వమేదో తెలిసికో మని నీవు మా ఆశ్రమంలో అడుగు పెడుతున్నప్పుడే చెప్పాను. నా మాటలు మీ మంత్రులకు కోపంగూడా కలి గించాయి. యిప్పుడుచెప్పు నీలో మానవత్వ మున్నదంటావా? నీ యెదుట మాట్లాడలేక పోవచ్చుగాని నీ మంత్రులకు అంతరాత్మలు వుంటే అని వారికిపాటికి నీలో మానవత్వం లేదని ప్రబోధించివుంటాయి నీవు నన్ను కోరినావు కనుక నేను నీకిచ్చే సందేశమల్లా మానవత్వాన్ని నేర్చుకోమనే నీవు నాకేమీ సేవచేయ నక్కరలేదు భగవద్దత్తమైన మాన త్వాన్ని పరిరక్షించుకో అంతే చాలునన్నారు.

భారతదేశమంటే యేమిటో సికిందరుకు యిప్పుడు బాగా తెలిసింది. యిచ్చటి వీరు లలా శారీరకంగా యెంతటిశక్తివున్నదో అంతకుమించి శక్తి యిచ్చటి మహర్షుల మనస్సు లలోనున్నదని గ్రహించినాడు. సర్వసంగ పరిత్యాగులై అరణ్యాలలో తపస్సు చేయడం సోమరితనం కాదని శారీరకంగా పనిచేయడం చేతకాక అల్లా చేస్తున్నార యెవరైనా అంటే అది ఆత్మద్రోహం అని గ్రహించినాడు. తన అల్పబుద్ధికి సిగ్గుపడి మనోవ్యాధికి లోనైనాడు. అదే తీరని రోగమై అల్పాయువులోనే అతని ప్రాణాలు తీసింది. అతడు మరణిస్తూకూడ భారతీయాత్మను స్మరించుకొని వుంటాడు పుణ్యజన్మరావాలని.

## ఏటా 2,150 కోట్ల రూపాయల సహాయం

* గడచిన 20 సంవత్సరాలలో 98 దేశాలకు అమెరికానుంచి 9,000 కోట్ల డాలర్లు (43,000 కోట్ల రూపాయలు) సహాయం లభించింది.
* అంటే ఏటా సగటున యితర దేశాలకు అమెరికా 2,150 కోట్ల రూపాయల సహాయం అంద చేస్తోందన్నమాట
* రెండవ ప్రపంచయుద్ధం ముగిసిన వెంటనే బ్రిటన్ అమెరికా సహాయం పొందింది. అన్నిదేశాల కంటె బ్రిటన్‌కు ఎక్కువ సహాయం 3,650 కోట్ల రూపాయలు లభించింది.
* ప్రస్తుతం అన్ని దేశాలకంటె భారతదేశంకు ఎక్కువ సహాయం— ఇంతవరకు 3,140 కోట్ల రూపాయలు లభించాయి

అమెరికన్ రిపోర్టర్‌నుండి